యువతలో సృజనాత్మకతను వెలికితీసేందుకే యువజనోత్సవాలు : జేసీ నవీన్

విశాలాంధ్ర -శ్రీకాకుళం: యువతలో సృజనాత్మకతను వెలికితీసేందుకు యువజనోత్సవాలు దోహదపడతాయని జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ అన్నారు. ప్రభుత్వం మహిళా కళాశాలలో మంగళవారం నిర్వహించిన జిల్లా స్థాయి యువజనోత్సవాలను జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన గావించి నివాళులు అర్పించారు. జిల్లాస్థాయి యువజనోత్సవాలు ఉత్సాహపూరిత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ మాట్లాడుతూ యువత మంచి మార్గం వైపు పయనించేందుకు యువజనోత్సవాలు దోహదపడతాయన్నారు. స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకొని ధృడమైన సంకల్పం క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. గత సంవత్సరం మనజిల్లా నుండి ఎంపికై జాతీయ స్థాయిలో ప్రదర్శనలు ఇవ్వడం జరిగిందన్నారు. గత సంవత్సరంలాగే ఈ సంవత్సరం జాతీయ యువజనోత్సవాలలో జిల్లా యువత ప్రతిభ కనబరచాలన్నారు. యువతలో ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు యువజనోత్సవాలు దోహదపడతాయని, అలాగే జిల్లా స్థాయి యువజనోత్సవాలు యువతలో స్ఫూర్తిని నింపుతాయన్నారు. సెట్ శ్రీ సిఈఓ ప్రసాదరావు మాట్లాడుతూ యువతకు యువజన సర్వీసుల శాఖ ద్వారా అందిస్తున్న కార్యక్రమాలను వివరించారు. ప్రతి ఒక్క కళాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో ఎంపిక కావాలన్నారు. ఈసందర్భంగా నిర్వ హించిన పలు ప్రదర్శనలు మైమరపించజేశాయి. వాద్య, గాత్ర, నృత్య విన్యాసాలు వీనుల విందుగా సాగాయి. ఈ ప్రదర్శనలను తిలకించిన యువతీ యువకులు కేరింతలు కొట్టారు. మెప్మా పథక సంచాలకులు కిరణ్, వయోజన విద్య ఉప సంచాలకులు ఎం. వెంకటరమణ, ఉపాధి కల్పనాధికారి సుధా, ఇంటాక్ సభ్యులు రాధా ప్రసాద్, యూత్ కోఆర్డినేటర్ ఉజ్వల్, చిఫ్ కోచ్ శ్రీధర్, జిల్లా పర్యాటక అధికారి నడిమింటి నారాయణరావు, మహిళా కళాశాల ప్రిన్సిపాల్ సూర్య చంద్ర, సెట్ శ్రీ అప్పలనాయుడు, సహాయ మేనేజర్ కె. వి. రమణ, నైర వ్యవసాయ కళాశాల, ఆర్ట్స్ కళాశాల, ఐఐఐటీ కళాశాల, ప్రభుత్వం మహిళా కళాశాల, వివిధ కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

స్పీకర్ తమ్మినేని చేతులమీదుగా రక్షణ వస్త్రాలు పంపిణీ

విశాలాంధ్ర-ఆమదాలవలస: పారిశుధ్య కార్మికుల ఆరోగ్యానికి ప్రభుత్వం భరోసా కల్పించేలా పలు చర్యలకు ఉపక్ర మించిందని ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. మంగళవారం మున్సి పాలిటీ పరిధిలో 80 మంది పారిశుధ్య కార్మికులకు ఓ వ్యక్తిగత ఆరోగ్య కిట్లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణాలు నగరాల్లో ప్రజానీకం యొక్క ఆరోగ్యాలకు పరిరక్ష కులుగా నిలుస్తున్న పారిశుధ్య కార్మికుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ వారికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా రాష్ట్ర ప్రభుత్వం పలు చర్యలను చేపట్టిందన్నారు. పారిశుధ్య కార్మికుల ఆరోగ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, వారికి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంచేలా చూస్తూనే, వారి సేవలకు తగు న్యాయం జరిగేలా ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. ఈ సందర్భంగా 56 మంది పురుష పారి శుద్ధ్య కార్మికులకు,24 మంది మహిళ పారిశుధ్య కార్మికులకు సుమారు మూడు లక్షల రూపాయల తో రక్షణగా నిలిచే వస్త్రాలు,కిట్లను సభాపతి తమ్మినేని అందజేశారు. గతంలో మున్సిపల్ శాఖ నుండి తమకు అవసరమయ్యే రక్షణగా నిలిచే వస్త్రాలు,ఆరోగ్య కిట్లు సమకూర్చే వారన్నారు. గత కొన్ని ఏళ్లుగా వీటిని మంజూరు చేయడం నిలిపివేశారన్నారు. దీనివలన తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను సభాపతి దృష్టికి తీసుకు వచ్చామన్నారు. కమిషనర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

విశాలాంధ్ర-ఆమదాలవలస: ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ లావాదేవీలపై గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పించారు. ఆమదాలవలస మండలం తురకపేట ఆర్బిఐ ఆదేశాల మేరకు యూనియన్ బ్యాంక్ వారి సౌజన్యంతో, ఎస్ఎస్‌టి వారి ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం జరిగింది. సైబర్ మోసల కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1930 పిఎంజెజెవై, బియ్యం ఎస్‌బివై, ఇన్సూరెన్స్‌ల కోసం బ్యాంక్ ఇంటిగ్రేడ్ అంబుడ్స్ మాన్ టోల్ ఫ్రీ నెంబర్14448 నెంబర్‌కు ఫోన్‌చేసి ఫిర్యాదు చేయాలనీ సూచించారు.ఏటిఎం కార్డ్స్ వల్ల కలిగే ఉపయోగాలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో సిఎఫ్ ఐ.రాజకుమారి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని సిఎఫ్ఎల్ సిబ్బంది సిహెచ్ వెంకటేష్,(చిన్నా) రామారావు నిర్వహించారు.

సిఐడి అక్రమ అరెస్టును ఖండించాలి : అండమాన్ టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-కాశీబుగ్గ : టీడీపీ అధినేత చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఆదేశాల మేరకు సిఐడి అధికారులు అక్రమంగా అరెస్టు చేశారని, దీనిని తీవ్రంగా ఖండించాలని అండమాన్ నికోబార్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎన్.మాణిక్యాలరావు , పార్టీ ఇన్‌చార్జీ మాధవనాయుడులు అన్నారు. మంగళవారం చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా రిలే నిరహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి చేసి ఐటి పరంగా హైదరాబాద్‌ను ప్రపంచ పటంలో నిలబెట్టిన విజనరీ గల నాయకుడు చంద్రబాబునాయుడని, ఆయన అవినీతి పాల్పడ్డారని అరెస్టు చేయడం వింతగొల్పుతుందని అన్నారు. తక్షణమే చంద్రబాబునాయుడుపై పెట్టిన కేసులను ఉపసంహరించాలని, లేకుంటే ఆంధ్రరాష్ట్ర ప్రజలు వైసీపీ ప్రభుత్వానికి బుద్ధిచెప్పే రోజులు దగ్గరున్నాయని అన్నారు. దీక్షలో పోర్టుబ్లెయర్ మున్సిపల్ చైర్మన్ ఎస్.సెల్వి, టీడీపీ కౌన్సిలర్ సాహుల్ హమీర్, అండమాన్ పార్టీ కార్యదర్శి కాంతారావు, ఉపాధ్యక్షులు జి.ప్రసాద్, పి.గణపతి, వెంకటేశ్వరులు, వి.వెంకటలక్ష్మీ, టి.దుశ్యంత్, వి.రవికుమార్, శ్రీను, ఢిల్లీరావు, సైనాబాన్, తరణి, కుమార్, టీడీపీ తిరుపతి నియోజకవర్గం ఇన్‌చార్జీ సురేంద్రలు పాల్గొన్నారు.

బాబుకు బాసటగా కొత్తూరు నేతలు

విశాలాంధ్ర-కొత్తూరు : తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబునాయుడు అరెస్ట్ కష్టకాలంలో పార్టీ భవిష్యత్ కార్యాచరణపై తీసుకోవలసిన నిరసన కార్యక్రమాలపై చర్చించడానికి మంగ్లవారం జిల్లా కేంద్రంలో శ్రీకాకుళం పార్లమెంట్ నియిజిక వర్గం పార్టీ అధ్యక్షులు. కూనా రవికుమార్ అధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి పాతపట్నం నియోజకవర్గ పార్టీ ఇంఛార్జి ,మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ మూర్తి,తో పాటు పలువురు కొత్తూరు ఆపార్టీ నాయకులు హాజరైనారు. ఈ కష్టకాలంలో అందరూ దైర్యంతో ముందుకు సాగాలి. ప్రజలు అండదండలున్నాయని, వారికి ఎప్పటికప్పుడు జరుగుతున్న పరిణామాలు, వైసీపీ కుయుక్తులు వివరించాలని ఈసమావేశంలో పార్టీ పెద్దలతో పాటు అందరూ నిర్ణయం తీసుకోవడం జరిగిందని మీడియాకు మాజీ. ఎమ్మెల్యే కలమట తెలిపారు. ఈ సమావేశానికి కలమటతోపాటు పార్టీ మండల కమిటీ అధ్యక్షులు పాత్రుకొండ మోహన రావు, మండల ప్రధాన .కార్యదర్శి కమలాకర్, యూనిట్ ఇన్‌ఛార్జీలు ఆగతముడి అరుణ్‌కుమార్ నెల్లి అచ్చుతరావు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబునాయుడు అరెస్టు కక్షపూరితం

రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి గౌతు శిరీషా

విశాలాంధ్ర-పలాస : టీడీపీ అధినేత రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అరెస్టు కక్షపూరితంగా అరెస్టుకు రంగం సిద్ధం చేసి విదేశాలకు పారిపోయిన పిరికిపందా రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి అని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీషా అన్నారు. మంగళవారం పలాస టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ 14 సంవత్సరాలు రాష్ట్రాన్ని పరిపాలించిన హైటెక్ విజనరీ గల చంద్రబాబును కుట్ర చర్యల్లో భాగంగా అధికార దాహంతో సిఐడి, పోలీసు శాఖలను రాజ్యాంగానికి విరుద్ధంగా ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి తన చెప్పుచేతుల్లో పెట్టుకొని కక్షసాధింపు చర్యలు చేపట్టారని ఆరోపించారు. రాష్ట్రంలో రాజకీయాలపై అవగాహన ఉన్న వారు దీనిని కక్షసాధింపుగానే భావిస్తున్నారని అన్నారు. గుజరాత్‌లో విజయవంతమైన స్కిల్ డవలప్‌మెంట్ కార్పొరేషన్‌ను రాష్ట్ర యువకులకు ఉపయోగపడుతుందని ఉద్దేశంతో 2014లో రాష్ట్రంలో నెలకొల్పారని, ఇందులో అవినీతి జరిగి ఉంటే వైసీపీ అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు ఏం చేశారని ప్రశ్నించారు. గతంలో ఇదే కేసులో అరెస్టు అయిన మాజీ మంత్రి అచ్చెన్నాయుడును ఆధారాలు లేవని విడిచి పెట్టి మళ్లీ అదే కేసులో చంద్రబాబు నాయుడు అరెస్టు చేయడం కక్షసాధింపు చర్య కాదా అని ప్రశ్నించారు. ఆర్థిక శాఖ అప్పటి కార్యదర్శులు రమేష్, అజయ్ కల్లాం, ప్రేమ్‌చందర్ రెడ్డిలు ప్రస్తుతం వైసీపీ ప్రభుత్వంలో పని చేస్తున్నారని, వారిని విడిచి పెట్టి ఏ తప్పు చేయని చంద్రబాబును అరెస్టు చేయడం అక్రమం కాదా అని అన్నారు. లక్ష కోట్ల రూపాయలు ఆర్థిక లావాదేవీల్లో ముద్దాయిగా ఉన్న ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి కేసులు ఎందుకు ముందుకు వెళ్లడం లేదో ప్రజలు ఆలోచించాలని అన్నారు. ముఖ్యమంత్రితో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలతో చంద్రబాబు ఆర్థిక అక్రమార్కులకు పాల్పడ్డారని గొంతు చించుకొని చెబితే రాష్ట్ర ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని అన్నారు. వైసీపీ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో వ్యతిరేకత ఉండడంతో చంద్రబాబునాయుడు లోకేష్ పాదయాత్ర బహిరంగ సభలకు వస్తున్న ప్రజాధారణ చూసి ఓర్వ లేక అక్రమ కేసులు పెట్టి టీడీపీ నాయకులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. రాష్ట్రాభివృద్ధి గాలికి వదిలేసి అలజడలు సృష్టిస్తున్నారని, అధికారంలోకి వచ్చి నాలుగేళ్లుగా రాష్ట్రానికి ఉపయోగపడే ఒక్క పని వైసీపీ ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎం.పిలు చేశారా అని ప్రశ్నించారు. తమ అధినేత చంద్రబాబునాయుడును పోలీసులు అదుపులోకి తీసుకున్న మొదటి రోజు పార్టీ శ్రేణులు సాక్‌లో ఉన్నా ఇప్పుడు కసితో పని చేస్తున్నామని, ప్రజల్లో తమ పార్టీపై ఆదరణ పెరుగుతుందని త్వరలో చంద్రబాబునాయుడు బయటకు వస్తారని ధీమా వ్యక్తం చేశారు. చంద్రబాబు అక్రమ అరెస్టుకు ప్రజలు అర్థం చేసుకొని స్వచ్ఛందంగా బంద్‌కు సహకరించారని, నాయకులను పోలీసులు నిర్బందించినా పూర్తిస్థాయిలో బంద్ స్వచ్ఛందంగా జరిగిందన్నారు. శాంతియుతంగా బంద్‌కు పిలుపునిచ్చిన పోలీసులు టీడీపీ నాయకులపై ఉక్కుపాదం మోపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ ఒక కార్మాగారమని, 70 లక్షల మంది సభ్యత్వం గల కార్యకర్తలు పని చేస్తూ చట్టానికి, న్యాయానికి గౌరవిస్తున్నామని అన్నారు. అప్రజాస్వామిక అరెస్టుతో రాజకీయాల్లోకి విలువలు లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. సొంత పనులు తప్పుడు బిల్లులు ఆమోదించడానికే రాష్ట్ర అసెంబ్లీని సమావేశం చేస్తున్నారని అభివృద్ధిపై చర్చలు శూన్యమని విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు రాష్ట్ర ప్రజల అండ ఉందని, రాబోయే ఎన్నికల్లో జగన్‌కు ఓటు ద్వారా ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు. సమావేశంలో రాష్ట్ర టీడీపీ కార్యదర్శి వజ్జ బాబూరావు, పార్లమెంటు ప్రధాన కార్యదర్శి విఠల్, గాలి క్రిష్ణారావు, గురిటి సూర్యనారాయణ, దొక్కరి శంకర్, టంకాల రవిశంకర్ గుప్తా, అంబటి క్రిష్ణమూర్తి, సప్ప నవీన్, దడియాల నర్సింహులు, జానికిరావులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులు సరికాదు : సీపీఐ జిల్లా కార్యదర్శి బలగ శ్రీరామ్మూర్తి

విశాలాంధ్ర-గార : చంద్రబాబు రిమాండ్ పై శాంతియుతంగా బంద్‌ను నిర్వహిస్తున్న టీడీపీ నాయకులు, కార్య కర్తలను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని సీపీఐ జిల్లా కార్యదర్శి బలగ శ్రీరామ్మూర్తి తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటనను విడుదల చేశారు. రాజ్యాంగం కల్పించిన హక్కులో భాగంగా బందు, నిరసనలు తెలిపే వారిపై అధికారంలో ఉన్న ప్రభుత్వాలు పోలీసుల ద్వారా అరెస్టులు చేయించడం పరిపాటిగా మారిందని విమర్శించారు. మహిళలు అని కూడా చూడకుండా పోలీసులు కర్కశంగా వ్యవహరించారని ఆరోపించారు. వెంటనే అరెస్టు చేసిన వారందరినీ విడుదల చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అక్రమ అరెస్టును వ్యతిరేకిస్తున్నట్టు తెలిపి సంఘీభావం ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని కాలరాసి, నియంతృత్వ విధానాలతో అరాచక పాలన సాగిస్తున్నదని విమర్శించారు. వేదింపులు, భౌతికదాడులు, అక్రమ అరెస్టులు, నిర్బంధాలు, జైళ్ళ ద్వారా ప్రజా ఉద్యమాలను, ప్రజాస్వామిక హక్కులను హరించాలని ఏపీ ప్రభుత్వం ప్రయత్నించడం రాజ్యాంగ వ్యతిరేక చర్య అని అన్నారు. రాష్ట్ర ప్రజల సమస్యల పరిష్కారానికి అరాచక, అభివృద్ధి నిరోధక వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని అన్నారు.

నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు : కలెక్టర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం : జిల్లాలో ఎం.పి.డి.ఓలు, మున్సిపల్ కమీషనర్లు, గ్రామ, వార్డు సచివాలయ అధికారులు, మండల విద్యాశాఖాధికారులు తమకు నిర్దేశించిన లక్ష్యాలు రెండు రోజుల్లోగా సాధించాలని, లేనిచో చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ శ్రీకేశ్ లాఠకర్ అన్నారు. ఎంపిడిఓలు, మున్సిపల్ కమీషనర్లు, ఎంఈఓలతో కలెక్టర్ మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో చేపడుతున్న ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల్లో కొన్ని కార్యక్రమాలు బాగానే నడుస్తున్నప్పటికీ, మరి కొన్ని పథకాలు వెనుకంజలో ఉన్నాయన్నారు. అటువంటి వాటిపై ఎంపిడిఓలు, సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. తొలుత గృహ నిర్మాణంపై సమీక్షించిన కలెక్టర్ నవరత్నాలలో భాగంగా పేదలందరికి ఇల్లు కార్యక్రమం జిల్లాలో బాగానే జరుగుతున్నప్పటికీ, ఇంకా 4 శాతం పనులు ప్రారంభం కావలసి ఉందన్నారు. వాటిని రానున్న రెండు రోజుల్లోగా ప్రారంభించాలని, ప్రగతి కనబరచని మండలాల అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో 36వేల గృహాలు పూర్తికాగా, పూర్తయిన గృహాలకు చెల్లింపులు చేయాల్సి ఉందన్నారు. ప్రతి ఇంటికి మరుగుదొడ్లు పూర్తికావాలని, అవి పూర్తయితే స్వచ్ఛంద్ర కార్పొరేషన్ నుండి 12వేల రూపాయలు లబ్దిదారునికి అందుతుందని స్పష్టం చేశారు. ఇటువంటి గృహాలు ఇంజినీరింగ్ అసిస్టెంట్ లాగిన్లో ఉన్నాయని, వాటిపై ఎంపిడిఒలు ప్రత్యేక దృష్టి సారించి శత శాతం చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. గడప గడపకు మన ప్రభుత్వం (జిజిఎంపి) కార్యక్రమం క్రింద 2వేల 407 పనులకు అనుమతులు మంజూరు చేసామని, అందులో కొన్ని పనులు ప్రారంభం కాలేదని, వాటిని వెంటనే ప్రారంభించాలని చెప్పారు. ఇప్పటివరకు పూర్తయిన 2వేల 99 పనులకు గాను, కొందరు బిల్లులను అప్లోడ్ చేయలేదని, బిల్లులు అప్లోడ్ అయిన వెంటనే నిధులు మంజూరు అవుతాయని అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఈనెల 30 నుండి ప్రారంభం కానుందని, 594 సచివాలయాలతో పాటు 13 పట్టణ ఆరోగ్య కేంద్రాలకు మ్యాపింగ్ చేయడం జరిగిందన్నారు. ఈ పథకం క్రింద ఇంటింటికి వాలంటీరు వెళ్లి, ఆ కుటుంబంలోని ఆరోగ్య సమస్యలపై వివరాలు సేకరించి టోకెన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. తద్వారా గ్రామంలో నిర్వహించే ఆరోగ్య శిబిరం వద్ద అన్ని వైద్య పరీక్షలు, మందులు ఉచితంగా పొందవచ్చన్నారు. గ్రామంలో నిర్వహించే వైద్య శిబిరం తేదీపై ముందుగా అందరికి తెలిసేలా ప్రచారం చేయడం జరుగుతుందన్నారు. శిబిరం నిర్వహణకు అవసరమైన అన్ని వసతులు ఉండేలా పరిశీలించడం, శిబిరం నిర్వహణ అనంతరం బయో వేస్ట్ ఆ ప్రాంతంలో లేకుండా డంప్ చేయడం వంటి చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి శిబిరంలో ఇద్దరు వైద్యులు, స్పెషలిస్టు ఉండేలా చర్యలు చేపట్టాలని, అలాగే గ్రామంలో ఉండే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని కార్యక్రమాలకు అంతరాయం ఉండరాదని వివరించారు. రాష్ట్రంలో 8 స్థిరమైన లక్ష్యాలు నిర్దేశించడం జరిగిందని, వాటిపై అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని చెప్పారు. అందులో 10 నుండి 18 ఏళ్ల వయసు బాలికల్లో రక్తహీనతను గుర్తించడం,15-49 వయసు గల గర్భిణీలలో రక్తహీనతను గుర్తించి వారికి అవసరమైన మందులు అందించాలని చెప్పారు. 5 ఏళ్ల లోపు వయసు గల పిల్లల్లో తగిన బరువు లేదా ఎత్తు లేనివారిని గుర్తించి, అందుకు కారణాలు తెలుసుకొని వైద్యం అందించాలాన్నారు. 5-14ఏళ్ల లోపు వయసు గల బడిబయట ఉన్న పిల్లలను గుర్తించి వారు బడికి వెళ్లేలా చర్యలు తీసుకోవడం, పాఠశాలల్లో మౌలిక వసతులు, బాలికలకు ప్రత్యేక మరుగుదొడ్లు వంటి వాటిని పరిశీలించి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో గృహ నిర్మాణ సంస్థ పథక సంచాలకులు ఎన్. గణపతి, ముఖ్య ప్రణాళిక అధికారి వి.ఎస్.ఎస్.ఎల్.ప్రసన్న, జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి డా. బి.మీనాక్షి, సమగ్ర శిక్ష అదనపు పథక సమన్వయకర్త డా. ఆర్. జయప్రకాశ్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంను సక్రమంగా పంపిణీ చేయాలి

విశాలాంధ్ర-పలాస : రాష్ట్ర ప్రభుత్వం గర్భిణీలకు, చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారంను సక్రమంగా పంపిణీ చేయాలని ఎంపిడివో ఎస్.రమేష్‌నాయుడు అన్నారు. మంగళవారం ఎంపిడివో కార్యాలయంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవం కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కార్యకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారుల వయస్సు బట్టి ఎత్తు బరువు సమాచారాన్ని ఎప్పటికప్పుడు సచివాలయ కేంద్రాలకు తెలియజేయాలన్నారు. ఈ నెల 30 నుంచి జగనన్న ఆరోగ్యరక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఆ కార్యక్రమానికి అంగన్వాడీ కార్యకర్తలందరు హాజరై సహకరించాలని కోరారు. ఇంటింటికి వెళ్లి గర్భిణీలు, చిన్నారుల ఆరోగ్యంపై ఆరా తీయాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం పంపిణీలో అవకతవకలు పాల్పడకుండా ప్రతి ఒక్కరికి అందేలా చూడాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన వైఎస్ఆర్ యాప్‌లో ఎప్పుడకప్పుడు వివరాలను నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో కాశీబుగ్గ ఐసిడిఎస్ పి.వో డి.శార్వాణి, సూపర్‌వైజర్లు యు.లత, పి.గంగమ్మ, ఎస్.సరస్వతి, డి.ధనలక్ష్మీ, పి.జయమ్మ, దానమ్మ, అరుణ, సునీతలు పాల్గొన్నారు.

ఉన్నత పాఠశాలలో ఎస్జీఎఫ్ అండర్ 14, 17 క్రీడా ఎంపికలు

విశాలాంధ్ర - పాతపట్నం: మండల స్థాయి మరియు నియోజకవర్గస్థాయి స్కూల్ గేమ్స్ క్రీడా ఎంపికలు పూర్తి మండలంలో జరుగు ఎస్జీఎఫ్ అండర్ 14,17 క్రీడా ఎంపికలు బాల బాలికలు ఎంపికలు రెండు రోజులు కొరసవాడ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో ఎస్ జి ఎఫ్ ఎంపికలు జరిగాయి. ఎంపికైన క్రీడాకారులు నియోజకవర్గ స్థాయిలో జరుగు ఎంపికలు పాల్గొంటారు అలాగే నియోజకవర్గస్థాయి అండర్ 14, 17 వాలీబాల్ బాలుర ఎంపికలు జరిగాయి నియోజకవర్గస్థాయిలో ఎంపికైన వాలీబాల్ క్రీడాకారులు బాల, బాలికలు జిల్లా స్థాయిలో జరుగు ఎస్ జి ఎఫ్ సెలక్షన్స్ నందు పాల్గొంటారు. నియోజకవర్గం ఎమ్ ఎస్ ఓ వై శేఖర్ బాబు మరియు మండల ఎంఎస్ఓ జై కృష్ణ వ్యాయామ ఉపాధ్యాయులు హెచ్ఎం బి సింహాచలం, జెడ్పీహెచ్ స్కూల్ కొరసవాడ ఆధ్వర్యంలో టీమ్స్ ఎంపికలు నిర్వహించారు.

జిల్లా టీడీపీ కార్యాలయం వద్ద ఉద్రిక్తత

- పోలీసులు, టీడీపీ నాయకుల మధ్య వాగ్వివాదం
- పలువురు నేతలను అదుపులోకి తీసుకున్న పోలీసులు

విశాలాంధ్ర-శ్రీకాకుళం : టీడీపీ అధినేత, మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టు నిరసనగా మంగళవారం సాయంత్రం టీడీపీ శ్రేణులు పెద్దఎత్తున జిల్లా పార్టీ కార్యాలయంకి చేరుకొని నల్ల బ్యాడ్జీ లు, కొవ్వొత్తులతో నిరసన తెలిపేందుకు సిద్ధం అవుతున్న తరుణంలో పోలీస్ లు అనుమతి లేదని అడ్డు చెప్పడం తో టీడీపీ శ్రేణులు రోడ్డు మీద కూర్చుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పోలీసులు, టీడీపీ శ్రేణులు మధ్య వాగ్వాదం, స్వల్ప తోపులాట జరిగింది. పోలీస్‌లు టీడీపీ జిల్లా అధ్యక్షులు కున రవికుమార్, ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్, టీడీపీ మాజీ జిల్లా అధ్యక్షులు చౌదరి బాబ్జీ, టీడీపీ యువ నాయకులు గొండు శంకర్, తదితర ఇతర టీడీపీ ముఖ్య నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా కూన రవికుమార్, అశోక్‌లు మాట్లాడుతూ ఏపీ అభివృద్ధిలో చంద్రబాబు నాయుడి కృషి ఎంతో ఉందని, ఆయన ఎప్పుడు రాష్ట్ర ప్రజల శ్రేయస్సు, రాష్ట్ర అభివృద్ధికి ఎన్నో కార్యక్రమాలు చేశారని అలాంటి నాయకుని పై రాజకీయ కక్ష సాధింపు కోసం తప్పుడు కేసులు పెట్టి అక్రమంగా అరెస్టు చేసి వైసీపీ నాయకులు సునకానందం పొందుతున్నారని, బాబు అరెస్ట్ పై రాష్ట్ర ప్రజల తో పాటు వైసీపీ తప్ప మిగిలిన అన్ని రాజకీయ పార్టీలు ఖండిస్తున్నాయన్నారు. బాబు అరెస్టు కు నిరసన తెలిపేందుకు కూడా అనుమతి ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రజల స్వేచ్ఛా హక్కును కాలరాస్తూ రాష్ట్రంలో కక్షపూరిత రాజకీయాలు చేస్తున్న వైసీపీకి ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని, వైసీపీకి తరిమి కొట్టే రోజుకు దగర లోనే వస్తాయన్నారు. వచ్చేది టీడీపీ ప్రభుత్వం అని వైసీపీ నాయకులకు ముందుంది మొసళ్ల పండగ అని హెచ్చరించారు. రాష్ట్రంలో నడుస్తున్న రౌడీ పాలనను టీడీపీ శ్రేణులు ఎదుర్కొని వైసీపీ నాయకులకు బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

నేడే శ్రీనీలమణి దుర్గ అమ్మవారి ఆలయ హుండీ లెక్కింపు

విశాలాంధ్ర - పాతపట్నం : పాతపట్నంలో వెలసియున్న భక్తుల పాలిట కొంగు బంగారం ఇలవేల్పు శ్రీ నీలమణి దుర్గ అమ్మవారి హుండీ లెక్కింపు ఈనెల 13న బుధవారం ఉదయం10 గంటలకు జరుగుతుందని, ఆలయ ఈవో వాసుదేవరావు తెలిపారు. ఈలెక్కింపు దేవాదాయశాఖ అధికారులు, ఆలయ చైర్మన్, ధర్మ కర్తలు, అర్చకులు, భక్తుల సమక్షంలో జరుగుతుందని, ఆసక్తిగల భక్తులు డ్రెస్ట్ కోడ్ పాటించి లెక్కింపునకు హాజరుకావాలని, ఈవో వాసుదేవరావు పేర్కొన్నారు.

'కోమనాపల్లి' పుట్టినరోజు వేడుకల్లో టిడిపి కుటుంబ సభ్యులు

విశాలాంధ్ర - నరసన్నపేట/బూర్జ లి: ఆముదాలవలస నియోజకవర్గ టీఎన్ఎస్ఎఫ్ సభ్యులు కొమనాపల్లి రవికుమార్ పుట్టినరోజు వేడుకలను టిడిపి కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి శివాల సూర్యనారాయణ ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి టిడిపి కుటుంబ సభ్యులు అంతా కలిసి కొమునపల్లి రవికుమార్‌కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి కూన సంజీవి, యండ రామారావు, అంబాల రాంబాబు, ధవళ సింహాచలం, కూటి కుప్పల కోటేశ్వరరావు, మీసాల రామారావు, యండ దొరబాబు, శ్రీరంగం రవికుమార్, తాడేల్ రాజారావు, కొర్ను సూర్యనారాయణ, కందుల వెంకటరమణ, ప్రభాకర్ మరియు ఇతర టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్.పి.యమ్ షాపు వద్ద దశపత్ర కషాయం తయారీ

విశాలాంధ్ర -ఎచ్చెర్ల: మండలం ఎచ్చెర్ల గ్రామం లో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఆధ్వర్యంలో మహిళా సంఘ సభ్యులు ప్రకృతి వ్యవసాయ సహజ వనరుల కేంద్రం వద్ద దశపత్ర కషాయాన్ని తయారు చేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ సిబ్బంది శ్రీదేవి, మీన, తులసి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ పద్ధతులలో పలు కషాయాలు మరియు ద్రావణాలను ఎన్.పి.యం షాపు వద్ద తయారు చేయిస్తున్నామని తెలిపారు. అలాగే ఈరోజు దశ పత్ర కషాయాన్ని తయారు చేయించామని ఇది పంటలలో వచ్చే పురుగులు మరియు తెగుళ్ల నివారణకు పని చేస్తుందని అన్నారు. రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతులలో కషాయాలను ఎటువంటి ఖర్చు లేకుండా తయారు చేసుకొని పంటలకు పిచికారి చేయడం వలన మేలైన ఫలితాలను పొందవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

గణేష్ మండపాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి

జిల్లా ఎస్పీ జి.ఆర్. రాధిక

విశాలాంధ్ర - శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : వినాయక చవితి పండుగ సందర్భంగా గణేష్ (వినాయకుని) మండపాలు ఏర్పాటు, ఉత్సవాలు జరపుటకు సంబంధిత డిఎస్పీ (సబ్ డివిజనల్ పోలీసు అధికారి) అనుమతి తప్పనిసరిగా పొందాలని జిల్లా ఎస్పీ జి.ఆర్ రాధిక తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఓ పత్రిక ప్రకటన జారీ చేశారు. ఈ నెల 18వ తేదీ నుండి జరిగే వినాయకచవితి ఉత్సవాలను సక్రమంగా నిర్వహించుటకు నిర్వాహకులకు ఈ క్రింది నియమాలను పాటించాలని ఎస్పీ తెలియజేశారు.

లింగాలవలసలో మధ్యాహ్న భోజనం ఎంఈఓ-2 పరిశీలన

విశాలాంధ్ర-జలుమూరు : మండలంలోని లింగాలవలస ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థుల మధ్యాహ్న భోజనంను ఎంఈఓ 2 ప్రసాదరావు పరిశీలించారు. విద్యార్థుల హాజరును మెనూ ప్రకారం భోజనాలు పెట్టడం, విద్యార్థుల తెలివితేటలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ హెచ్ఎం బి. శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు జల్లు రమణమూర్తి, విశ్వనాధం తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో గెస్ట్ లెక్చరర్ల పోస్టులు భర్తీ

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: ప్రభుత్వ డిగ్రీ కళాశాల (పురుషులు), శ్రీకాకుళంలో వివిధ ఖాళీ పోస్టులను గెస్ట్ లెక్చలర్లతో భర్తీ చేసేందుకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.సురేఖ ఒక ప్రకటనలో తెలియజేశారు. కమిషనర్ ఆఫ్ కాలేజేట్ ఎడ్యుకేషన్ వారి ఆదేశానుసారం డిగ్రీ, పీజీ కోర్సుల బోధనకు సంబంధించి మొత్తం 13 పోస్టులను భర్తీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. పోస్టుల వివరాలు.. ఒరియా యుజి-1, రాజనీతి శాస్త్రం యూజి-1, హిస్టరీ యూజీ-1, కామర్స్ యూజీ-5, కంప్యూటర్ అప్లకేషన్స్ -1, జూవాలజి -1, బోటనీ - 1, ఫిజికల్ ఎడ్యుకేషన్ - 1, ఒరియా -1 పీ.హెచ్డీ/నెట్ /సెట్ అర్హతలు కలిగి పి.జిలో 55 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించి ఉండాలని స్పష్టం చేశారు. అప్లికేషన్లు కాలేజ్ చేరుటకు ఆఖరి తేదీ 16-09-23. మరియు ఇంటర్వ్యూలు తే20-09-23 దిన జరిపి సీసీఈ నిబంధనల మేరకు ఎంపిక నిర్వహించనున్నట్లు తెలిపారు.

వాకర్స్ గుర్తింపు కార్డులు పంపిణీ

విశాలాంధ్ర -శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: వాకర్స్ ఇంటర్నేషనల్ పరిధిలో ఉన్న సభ్యులు అందరికీ గుర్తింపు కార్డుల పంపిణీ చేస్తున్నామని వాకర్స్ ప్రతినిధులు శాసపు జోగినాయుడు, కె.వి.రమణ మూర్తి, పి.జి.గుప్తాలు తెలిపారు. ఇందులో భాగంగా మంగళవారం ఆర్ట్స్ కళాశాల ఆవరణలో వివిధ నడక సంఘాల్లో ఉన్న సభ్యులకు గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్టార్ వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు ఎస్.జోగినాయుడు, వాకర్స్ మాజీ గవర్నర్ కూన వెంకటరమణ మూర్తి లు మాట్లాడుతూ.. వాకర్స్ ఇంటర్నేషనల్ 102 పరిధిలో విజయనగరం, పార్వతీపురం, శ్రీకాకుళం జిల్లాల పరిధిలో 10వేల మంది సభ్యులు ఉన్నారని, ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ రవీంద్ర ఆలోచన మేరకు ప్రతీ ఒక్కరకూ గుర్తింపు కార్డులు ఇస్తున్నామని అన్నారు.వివిధ ప్రాంతాల్లో షాపింగ్ సమయంలో షాపింగ్ మాల్స్, కార్పోరేట్ ఆసుపత్రుల్లో, బంగారం దుకాణాలు, అతిథి గృహాల్లో, పర్యాటక ప్రదేశాల్లో ఈ కార్డు ఉన్నవారికి రాయితీ సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. ఆధార్ కార్డుల తరహాలో ఇవి ఉపయోగపడతాయని స్పష్టం చేశారు. నడక ఉద్యమాన్ని బలోపేతం చేసేందుకు ఈ గుర్తింపు కార్డులు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషనల్ మాజీ గవర్నర్ జి.ఇందిరాప్రసాద్, వాకర్స్ ప్రతినిధులు గురు ఆనందరావు, గోలీ సంతోష్, ఎస్.కొండలరావు, ఎం.మల్లి బాబు, నల్లబాటి కృష్ణమూర్తి, గోలీ ఉమామహేశ్వర రావు, పి.సూర్యారావు తదితరులు పాల్గొన్నారు. అంతకంటే ముందు వివిధ వాకర్స్ క్లబ్స్ ప్రతినిధులకు వాకింగ్ గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు.

రోటరీ ఫౌండేషన్‌కు రూ.83వేలు విరాళం

విశాలాంధ్ర-సోంపేట : సోంపేట రోటరీ క్లబ్‌లో పట్టణంలో గల సిఎస్ఆర్ సూపర్ మార్కెట్ మేనేజింగ్ డైరెక్టర్ జుత్తు చలపతి మంగళవారం నూతన సభ్యునిగా చేరారు. అలాగే ఆయన తరపున మరో పది మందికి సభ్యులుగా చేర్పించారు. ఈ సందర్భంగా రోటరీ ఫౌండేషన్‌కు చలపతిరావు 83వేల రూపాయలను విరాళంగా అందజేశారు. ప్రతి సేవా కార్యక్రమంలోను తన వంతు సహాయం అందజేస్తానని అన్నారు. సోంపేట రోటరీక్లబ్ అధ్యక్షులు దుద్ది శ్రీనివాస్ అధ్యక్షతన విశేష కార్యక్రమాలు చేపట్టడం తనను ఆకర్షించిందని చలపతి పేర్కొన్నారు. ఇదే సందర్భంగా గొల్లకంచిలి గ్రామానికి చెందిన వంజరాన గున్నమ్మకు అత్యవసరంగా రక్తం అవసరం కావడంతో పట్టణంలోని ప్రైవేటు ఆసుపత్రిలో ఆయన రక్తాన్ని దానం చేశారు. ఈ సందర్భంగా రోటరీ అధ్యక్షులు దుద్ది శ్రీనివాసరావు, రోటరాక్ట్ వైస్ ప్రెసిడెంట్ కర్రి మిన్నారావు, రోటరీ సీనియర్ నాయకులు వడ్డి శివశంకర్ తదితరులు చలపతిని అభినందించారు.

అతివేగం ప్రాణాంతకరం : ట్రాఫిక్ ఎస్ఐ రమణ

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : జెసిఐ వారోత్సవాల సందర్భంగా శ్రీకాకుళం గ్రీన్ సిటీ ప్రెసిడెంట్ మని శర్మ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఏడు రోడ్ల కూడలిలో ట్రాఫిక్ పై వాహన చోదకులకు ట్రాఫిక్ ఎస్సై రమణ హయాంలో అవగాహన కల్పించారు. ట్రాఫిక్ ఎస్.ఐ రమణ మాట్లాడుతూ ట్రాఫిక్ కోసం సైన్ బోర్డులు పెట్టి అవగాహన కల్పించడం చాలా మంచి పరిణామమని, బాధ్యతగా ప్రతి వ్యక్తి తనని తను కాపాడుకుంటూ, తన మీద ఆధారపడి ఉన్న కుటుంబం కోసం ఆలోచించాలని అవగాహన కల్పించారు. వాహన చోదకులు సురక్షితంగా తమ గమ్యానికి చేరుకోవాలని, అతి వేగం ప్రాణాంతకరమని, ముఖ్యంగా యువత చరవాణి మాట్లాడుతూ వాహనాలు నడుపుతున్నారని, అది చాలా ప్రమాదకరమన్నారు. ఇటువంటి కార్యక్రమాలను చేపట్టడం హర్షనీయమని ప్రెసిడెంట్ మణిశర్మను, గ్రీన్ సిటీ సభ్యులని అభినందించారు. ఈ కార్యక్రమంలో సినేటర్ మధుబాబు, ఐపీపీ సాయి బాబా, సత్యనారాయణ, మల్లేశ్వరరావు, లక్ష్మణ్, సూర్య, వెంకటలక్ష్మి, కళ్యాణ్, సింహాచలం, జాడ సాయి, సుప్రజా రౌత్, పొడుగు.చరణ్ తదితరులు పాల్గొన్నారు.

బిఆర్‌ఏయులో నూతన విద్యావిధానం అమలుపై సదస్సు

- విసి ప్రొఫెసర్ నిమ్మ వెంకట్రావు

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: నూతన జాతీయ విధానం 2020 అమలు అనుసరించాల్సిన వ్యవహారాలు అనే అంశంపై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీలో వచ్చేనెల 4,5 తేదీల్లో జాతీయస్థాయి సదస్సును నిర్వహిస్తున్నట్లు విసి ప్రొఫెసర్ నిమ్మ వెంకటరావు తెలిపారు. మంగళవారం ఆయన తన చాంబర్లో జాతీయ సంబంధించిన బ్రోచర్ను ఆవిష్కరించారు. వర్సిటీ విద్యా విభాగం ఆధ్వర్యంలో ఈ సదస్సును నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలోని విద్యాసంస్థల్లో అధ్యాపకులు, ఉపాధ్యాయులు, పరిశోధకులు విద్యార్థులు పాల్గొనాలన్నారు. ఈ సదస్సులో పూర్వ ప్రాథమిక పాఠశాల, ఉన్నత, వృత్తి సాంకేతిక ప్రత్యేక విద్య అనే అంశాలపై చర్చిస్తామన్నారు. ఇందుకు సంబంధించిన విద్యావేత్తలు, నిపుణులు పరిశోధన పత్రాలను ఈనెల 20వ తేదీలోగా వర్సిటీకి అందజేయాలన్నారు. ఈ సదస్సులో పాల్గొనే అధ్యాపకులు రు. 200 పరిశోధన విద్యార్థులు రూ .500 రిజిస్ట్రేషన్ రుసుము చెల్లించాలన్నారు. ఈ సదస్సును ఐ సి ఎస్ ఎస్ ఆర్ (న్యూ ఢిల్లీ) సంస్థ ఆర్థిక సాయం అందిస్తుంది అన్నారు. ఈ సదస్సుకు కన్వీనర్‌గా వర్సిటీ విద్యా విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ హనుమంతు సుబ్రహ్మణ్యం వ్యవహరిస్తారు. ఈకార్యక్రమంలో వర్సిటీ రిజిస్టర్ ప్రొఫెసర్ సిహెచ్ రాజేంద్రప్రసాద్, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి అడ్డయ్య, డాక్టర్ ఎస్ ఉదయ్ భాస్కర్, డాక్టర్ సిహెచ్ రాజశేఖర్ రావు డీన్ లు డాక్టర్ ఎం అనురాధ, డాక్టర్ కే స్వప్నవాహిని అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ ఎస్ శ్రీనివాస్, జేఎల్ సంధ్యారాణి ఎన్.వి స్వామి నాయుడు, ఎన్ గోవిందరాజు, బివి రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

యువజనోత్సవాల్లో ఫోక్‌డ్యాన్స్‌కు ద్వితీయ స్థానం



విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: జిల్లా సెట్ శ్రీ వారు నిర్వహించిన జిల్లా స్థాయి యువజన ఉత్సవాల్లో ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల విద్యార్థులు ఫోక్ డాన్స్ (గ్రూప్) పోటీలలో ద్వితీయ స్థానం పొంది, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయినందుకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి సురేఖ, అధ్యాపక, అధ్యపకేతరా సిబ్బంది మరియు విద్యార్థులు కల్చరల్ కోఆర్డినేటర్ శ్రీమతి ప్రతిష్ఠను గెలుపొందిన విద్యార్థులను అభినందించారు.

16న జిల్లా పరిషత్‌లో సర్వసభ్య సమావేశం

ముఖ్యకార్య నిర్వహణాదికారి వెంకట్ రామన్

విశాలాంధ్ర-శ్రీకాకుళం: జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 16న నిర్వహించ నున్నట్లు జిల్లా ప్రజాపరిషత్ ముఖ్య కార్య నిర్వహణాధికారి వెంకట్ రామన్ పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన జారీచేశారు. సెప్టెంబర్ 16వ తేదీన ఉదయం 10.30గం.ల నుండి నిర్వహించనునున్నట్లు ఆయన ఆ ప్రకటనలో వివరించారు.

రేషన్‌డిపోలను పరిశీలించిన కేంద్ర బృందం

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: మండలంలోగల నిమ్మాడ గ్రామంలోని రేషన్‌డిపోతో పాటు ఎఫ్‌సిఐ గిడ్డంగులను కేంద్రబృందం మంగళ వారం అకస్మికంగా తనిఖీలు నిర్వహించింది. రేషన్ డిపోలో ఉన్న నిల్వాలు, పంపిణీ చేసిన సరుకుల వివరాలను పరిశీలించారు. అలాగే ఎఫ్‌సిఐ గిడ్డంగులలోని నిల్వలను పరిశీలించి కొన్ని చాపిల్స్‌ను సేకరించారు. అయితే వీటిని తనిఖీ నిమిత్తం పంపిస్తామని, ఇప్పుడే వీటికి సంబందించిన వివరాలు చెప్పలేమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్వాలిటి కంట్రోల్ టీం వీరేంద్ర, ప్రభాకర్, స్థానిక సీఎస్‌డీటీ కె. రాము, వీఆర్వో రాము తదితరులు ఉన్నారు.

పశు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

విశాలాంధ్ర-సోంపేట : గ్రామాలు, పట్టణాల్లో వ్యవసాయానికి బాసటగా నిలుస్తున్న పశువుల ఆరోగ్యం పట్ల రాష్ట్రం ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తుందని మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్, వలాసపురం సర్పంచ్ తడక జోగారావు పేర్కొన్నారు. పలాసపురం గ్రామంలో మంగళవారం పశువైద్యశాఖ ఆధ్వర్యంలో పశువులకు అంటు వ్యాధులు రాకుండా వ్యాక్సిన్ వేయించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి డాక్టర్ చైతన్య, సంతోష్‌కుమార్, సునీత, తదితరులు పాల్గొన్నారు.

ప్రధాన పంటలో బహుళ పంటల సాగు

విశాలాంధ్ర-ఆమదాలవలస: మండలంలో ప్రకృతి వ్యవసాయ విభాగంలో భాగంగా ప్రకృతి వ్యవసాయ సిబ్బంది గా పనిచేస్తున్న సురేష్ తన సొంత పొలం చుట్టూ వరి పంట గట్లపై పలు రకాల కూరగాయలను బహుళ పంటల విధానంలో సాగు చేస్తున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈరోజు చిక్కుడు, బెండ మొదటిసారిగా తీయడం జరిగిందని తెలిపారు. యూనిట్ ఇన్‌చార్జ్ నక్క చిరంజీవి మాట్లాడుతూ ఈ విధంగా రైతులు వరి పొలం గట్లపై పలు రకాల కూరగాయలను వేసుకొని సాగు చేయడం వలన కుటుంబానికి అవసరమైన నాణ్యమైన కూరగాయ లభించడంతోపాటు అదనపు ఆదాయాన్ని కూడా పొందగలుగుతున్నారని తెలిపారు. ఈ విధంగా మేము గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయ పంటల గట్లపై బహుళ పంటలలో కూరగాయలను వేసుకునేలా క్షేత్రస్థాయిలో రైతులను ప్రోత్సహిస్తున్నామని అన్నారు.

తొలిసారిగా పార్టీ అధికారిక కార్యక్రమంలో ఏం.జి.ఆర్ టీమ్

విశాలాంధ్ర-కొత్తూరు : తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడు అరెస్ట్, పార్టీ కష్టకాలంలో వున్న నేపథ్యం, వర్గ విభేదాలు పక్కన పెట్టి అందరూ ఒకటవ్వాలని పార్టీ పెద్దలు భావించారేమో? పాతపట్నం నియోజకవర్గంలో రానున్న ఎన్నికల్లో టీడీపీ టికెట్ బలంగా ఆశిస్తున్న సామాజిక వేత్త మామిడి గోవిందరావు (ఏం.జి.ఆర్)ను మంగళ వారం జిల్లా కేంద్రం శ్రీకాకుళంలోపార్టీ శ్రీకాకుళం పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి కూన రవికుమార్ అధ్వర్యంలో ఏర్పాటుచేసిన అధికారిక సమావేశానికి ఏం.జి.ఆర్‌ని తొలిసారిగా ఆహ్వానించారని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. పాతపట్నం టీడీపీ సిట్టింగ్ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణను తీవ్రంగా వ్యతిరేకిస్తూ రానున్న ఎన్నికల్లో టీడీపీ టికెట్ ఆశిస్తున్న ఏం.జి.ఆర్.ను పార్టీ జిల్లా సమావేశానికి పిలవడంపట్ల ఆయన అనుచరులు చర్చించుకుంటున్నారు.

వైకాపా ప్రభుత్వం కక్షకట్టి చంద్రబాబును అరెస్టు చేయించింది

టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిదరాజులు, టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు రమేష్

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కావాలనే కక్షకట్టి చంద్రబాబును అక్రమంగా అరెస్టుచేయించి జైలకు పంపిచారని, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరాజులు, టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్‌లు అన్నారు. వీరు మంగళవారం స్థానిక పాతబస్టాండ్ అవరణలో ఉన్న గాంధి విగ్రహంకు టీడీపీ శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించి ముఖానికి నల్లబార్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ 40 సంవత్సరాలు సుదీర్ఘ రాజకీయ చరిత్ర కలిగిన జాతీయ తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు పై వైసీపీ ప్రభుత్వం అక్రమంగా కేసులు పెట్టి అరెస్టుచేసి జైలుకు పంపించారని దీనికి టీడీపీ నాయకులు, కార్యకర్తలు తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన తెలిపారు. అనంతరం గాంధీ విగ్రహం వద్ద శాంతీయుతంగా నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కోరాడ గోవిందరావు, బి. రంగనాథ్, బోయిన ద్వారక, జిల్లా నాయీబ్రహ్మణ ఉపాధ్యక్షుడు నౌగాపు నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

జగన్ సైకో పాలనకు పరాకాష్ట : టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి దాసరి

విశాలాంధ్ర-మందస: రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న రాజారెడ్డి రాజ్యాంగం, నిజాయితీ పరులను దోషులుగా ముద్ర వేసే చర్యలు తీసుకోవడం వంటివి జగన్ సైకో పాలనకు పరాకాష్ట లాంటివని టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి దాసరి తాతారావు అన్నారు. మంగళవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అరెస్టు తీవ్రంగా ఖండించారు. సైకో జగన్ పైశాచిక చర్యలు వలన ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబునాయుడు తన రాజకీయ జీవితంలో ఆర్థిక నిపుణుడుగా రాష్ట్రాభివృద్ధి కోసం అవిశ్రాంతంగా కృషి చేస్తే పరిపాలన చేతకాని జగన్ వినాసకాలే విపరీతబుద్ధి చందంగా ప్రతీకార రాజకీయాలు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని పౌర సమాజాన్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. దివంగత కమ్యూనిస్టు నేత ఫిడేల్ కాస్ట్రో అన్నట్టు "అవినీతి పరులను అందలం ఎక్కిస్తే నీతిమంతులను జైల్లో పెడతారని" అన్నట్టు వైసీపీ పాలనలో అది రుజువైందని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో దళిత బహుజనుల, మధ్యతరగతి, ఉద్యోగ వర్గాలు ప్రశ్నించే గొంతులను రాజ్యహింసకు గురి చేస్తూ రాష్ట్రాన్ని అదోగతి పాలుచేస్తున్న అప్రజాస్వామిక విధానాలను ప్రజలు గమనిస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో టీడీపీ విజయం ఖాయమని అన్నారు. ఈ విషయం రుజువులు అవుతుండడంతో సైకో ముఖ్యమంత్రి ప్రజల పక్షాన పోరాడుతున్న ప్రజల గొంతు చంద్రబాబును నిర్బంధించి ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు. బాబు రాజకీయ అవిశ్రాంత పోరాటంలో ఇది ఒక చిన్న విరామం మాత్రమేనని టీడీపీ కార్యకర్తలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో లోకేష్‌కు అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు.

గ్రానైట్ క్వారీ రద్దు పరచండి

విశాలాంధ్ర-మెళియాపుట్టి: జలకలింగపురం గ్రామానికి ఆనుకుని ఉన్న ఇంజాద్రి కొండపై ఏర్పాటు కానున్న గ్రానైట్ క్వారీ పనులను నిలుపుదల చేయాలని కోరుతూ గ్రామస్తులు యావన్మంది ముక్తకంతంతో కోరుతున్నారు. దీనికి సంబంధించి వివరాల్లోకి వెళ్తే మర్రిపాడు-సి పంచాయితీ పరిధిలో గల జలకలింగుపురం గ్రామం సమీపము నందు పద్ద రెవెన్యూ గ్రూపులో ఉన్నట్టి సర్వే నెంబరు 1 లో కొండపై నిర్వహించనున్న గ్రానైట్ క్వారీని నిలుపుదల చేయాలని కోరుతూ జలక లింగపురం గ్రామస్తులు యావన్మంది కలిసి తాహసిల్దార్ సరోజిని, ఎంపీడీవో చంద్రకుమారి, సబ్ ఇన్స్పెక్టర్ రాజేష్ లకు మంగళవారం కలిసి వినతిపత్రాన్ని అందించారు. వర్షాధారమైన మా భూములకు, నీటి లభ్యత కరువైన సందర్భలలో వర్షాలు కురవాలని ఈ కొండపై కొలువై ఉన్న ఇంజాద్రీ అమ్మవారుకి ప్రత్యేక పూజలు సైతం నిర్వహిస్తుంటామని ఈ సందర్భంగా వారు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. రైతుల, పరిసర ప్రాంత గ్రామస్తుల మనోభావాలు దెబ్బ తినకుండా చూడాలని ప్రైవేట్ వారి నిర్మాణం పనులు నిలుపుదల జరిగేలా ఉన్నత అధికారుల దృష్టికి సమస్యను తీసుకొని మాకు న్యాయం చేయాలని వారు అధికారులకు విజ్ఞాపన పత్రాన్ని అందించారు. సర్పంచ్ ప్రతినిధి గణపతిరావుతో పాటు జనసేన పార్టీ నాయకులు బాలరాజు, గ్రామస్తులు, యువకులు రైతులు తదితరులున్నారు.

త్వరలో టిడ్కో ఇళ్లు అందజేత : మెప్మా పీడీ

విశాలాంధ్ర-ఆమదాలవలస: స్థానిక జగ్గుశాస్త్రులపేట వద్ద నిర్మాణంలో ఉన్న 528 ఏపీ టిడ్కో ఇండ్లను త్వరలో లబ్దిదారులకు అందించడానికి చర్యలు చేపడుతున్నట్లు మెప్మా పి.డి ఎం.కిరణ్ కుమార్ తెలిపారు. ఈమేరకు మంగళవారం స్థానిక పట్టణ మహిళా సామాజిక వనరుల కేంద్రంలో మెప్మా సిబ్బంది, వార్డు సచివాలయ ఇంజనీరింగ్ కార్యదర్శులతో సమీక్షలో పాల్గొన్నారు. రాష్ట్ర శాసన సభాపతి తమ్మినేని సీతారాం ఆదేశాలలో భాగంగా రానున్న అక్టోబర్ నెలాఖరు నాటికి పనులు పూర్తి చేసేలా టిడ్కో అధికారులు చర్యలు ప్రారంభించారని చెప్పారు. ఇందులో భాగంగానే డిసెంబరు నాటికి పూర్తిస్థాయిలో గృహాలు లబ్దిదారులకు అందించనున్నట్లు వివరించారు. 365, 430 చదరపు అడుగుల ఇండ్లు పొందిన లబ్ధిదారులు నిబంధనల మేరకు బ్యాంకు ఋణం ఒప్పందం తక్షణమే చేయాలని లేదా ఆ మేరకు వాళ్ళే నగదును టిడ్కోకు చెల్లించాల్సి ఉంటుందన్నారు. అలాగే జగనన్న కాలనీ లే అవుట్లలో ఇప్పటికైనా ఇండ్ల నిర్మాణాలు చేపట్టేలా లబ్ధిదారులు ముందుకురావాలని సూచించారు. ఈమేరకు సిబ్బందికి తగు దిశానిర్దేశం చేశారు. సమీక్షలో భాగంగా జగనన్న తోడు, పి.ఎం స్వనిధి తదితర మెప్మా ప్రగతి లక్ష్యాలపై సమీక్షించారు. సమీక్షలో హౌసింగ్ ఏ.ఈ డి.సన్యాసిరావు, మెప్మా జిల్లా సిబ్బంది బి.రామారావు, వి.విజయకుమారి, స్థానిక సిబ్బంది, పట్టణ, స్లం సమాఖ్యల ఆర్పీలు పాల్గొన్నారు.

ఈనెల 17న విశాఖలో తెలుగు శక్తి భారీ బహిరంగ సభ

- తెలుగు ప్రజల భవితవ్యం కోసం తెలుగు శక్తి యుద్ధం

- చంద్రబాబు కోసం తెలుగు శక్తి పూజలు

విశాలాంధ్ర-అరసవల్లి: మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తక్షణమే బెయిల్ పై బయటకు రావాలని ఆకాంక్షిస్తూ మంగళవారం.. తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ అరసవల్లి సూర్యనారాయణ స్వామి దేవాలయంలో పూజలు చేసి.. పెద్ద సంఖ్యలో కొబ్బరికాయలు కొట్టారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చంద్రబాబునాయుడు అంటే భయపడు తోందన్నారు. అందుకే అక్రమంగా కేసులు బనాయించిందని ఆరోపించారు. మరోవైపు కార్యకర్తలు ఎవరు రాకుండా సెక్షన్ 144, సెక్షన్ 30 అమలు చేసి అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నా రన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో కొనసాగుతున్న పరిస్థితులను వివరించేందుకు విశాఖలో ఈనెల 17న భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయబోతున్నా నన్నారు. ఆరోజు మధ్యాహ్నం 3 గంటలకు ఏర్పాటు చేయబోయే సభకు ప్రభుత్వం తక్షణమే అనుమతి ఇవ్వాలన్నారు. తనకు పోలీసులపై నమ్మకం లేదని అందుకే నేరుగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి.. బహిరంగసభ నిర్మాణంకు అనుమతి ఇవ్వాలన్నారు. ఈ బహిరంగ సభకు రాష్ట్రం నలుమూలల నుంచి ప్రజలు తరలివస్తారని బి.వి.రామ్ తెలిపారు. ఒకవేళ వైయస్ జగన్మోహన్ రెడ్డి తన బహిరంగ సభకు అనుమతి ఇవ్వకపోతే ఆయన చంద్రబాబు నాయుడుకు భయపడు తున్నట్లేనని భావించాల్సి ఉంటుందన్నారు. తెలుగు ప్రజల భవితవ్యం కోసం తెలుగు శక్తి యుద్ధం చేస్తోందని.. ఈ యుద్ధంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని రామ్ పిలుపునిచ్చారు. ఇదిలా ఉండగా రాష్ట్రంలో ఎంతో అభివృద్ధి, ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిన చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు, రిమాండ్ పట్ల ప్రజలు ఎంతో ఆవేదన చెందుతున్నారన్నారు. తమ ఇంటి పెద్ద కుమారుడు ఇబ్బందులు ఉన్నట్టుగా ప్రజలు తల్లడిల్లుతున్నారని ప్రస్తావించారు.

అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవు : ఉపాధి హామీ పీడీ

విశాలాంధ్ర-మెళియాపుట్టి: ఉపాధి హామీ పథక నిర్వహణలో గ్రామాలలో ఎవరైనా అవకతవకలకు పాల్పడితే అటువంటి వారిపై చర్యలు తప్పవని ఉపాధి హామీ పథక సంచాలకులు జీవి చిట్టిరాజు అన్నారు. మండల కేంద్రంలో జాతీయ ఉపాధి హామీ పథకం కార్యాలయం ఆవరణలో మంగళవారం నాడు ఎంపిడిఓ చంద్రకుమారి నేతృత్వంలో ఉపాధిహామీ క్షేత్రస్థాయి సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్పీలు గ్రామ స్థాయిలో జరిపిన పని వివరాల రికార్డులను పరిశీలించి గ్రామ సభలను నిర్వహించి వాటిలో లోటు పాటులను గుర్తించి సమావేశంలో తెలియజేశారు. మండలంలోని పలు పంచాయతీల్లో మస్టర్లలో దిద్దుబాటులున్నాయని, తెలుపగా ఎందుకు దిద్దుబాట్లు జరిగాయని క్షేత్ర సహాయకులను, టెక్నికల్ సిబ్బందిని వారు ప్రశ్నించారు. ఉద్యోగాలు సక్రమంగా చేయలేని పక్షంలో ఉద్యోగానికి వదిలివెళ్ళాలని ఆగ్రహించారు. మండలంలో ఉపాధి హామీ, పంచాయతీరాజ్, ఐటీడీఏ, సోషల్ ఫారెస్ట్ తదితర జరిగిన పనులకు సంబంధించి 848 పనులు చేసినట్లు, వేతనాలు, మెటీరియల్ రూపంలో వాటికి సంబంధించి మొత్తంగా 14 కోట్ల 99 లక్షల రూపాయల నిధులు ఖర్చు చేసినట్లు తెలియజేశారు. అయితే కొన్ని పంచాయతీలో మాస్టర్లలలో దిద్దుబాట్లు అదే విధంగా సంతకాలు లేకుండా పేమెంట్లు చేయడం, పనులలో తేడాలు ఏం బుక్ రికార్డింగ్ లలో తేడాలను గుర్తించినట్లు తెలిపారు. ఏపిఓ, ఈసీలు సైతం క్షేత్ర స్థాయిలో పనులు వద్దకు వెళ్ళి పరిశీలన చేయాలన్నారు. ఇకపై ఇటువంటివి జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఈ ప్రజావేదిక కార్యక్రమంలో పిడి చిట్టిరాజు తోపాటు డివిఓ లవరాజు, హెచ్ఆర్ శ్రావణ్, ఏపీడి శైలజ, సోషల్ ఆడిట్ ఎస్ఆర్పి వెంకటరమణ, ఎంపీపీ ప్రతినిధి ఉదయ్ కుమార్, జడ్పిటిసి సభ్యులు ఎండయ్య, ఎంపీడీవో చంద్రకుమారి, ఏపీఓ రవి, ఈసీ ఆదినారాయణ రెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జీతాలు అందక ఉద్యోగుల ఇక్కట్లు

- సాంకేతిక సమస్య నిజమైన కారణమా

- విజయవాడ ఘటన ప్రభుత్వం మరువదా

- తెగేవరకు లాగడం ఎవరికి లాభం

- పరాకాష్టకు చేరిన ప్రభుత్వ కక్ష సాధింపు

విశాలాంధ్ర-ఆమదాలవలస : నెలలు గడుస్తున్న జీతాలు అందక ఉద్యోగులు ఉపాధ్యాయులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మూడు నెలలు నుంచి 30 వేల మంది ఉద్యోగులకు జీతాలు లేవు, లక్ష మంది టీచర్లకు పైగా ఆగస్టు నెల జీతం ఇప్పటికీ పడలేదు. 12వ తేదీ వచ్చినా అధికార యంత్రాంగంలో కానీ, పాలక వర్గంలో కానీ చలనం లేదు అనే విమర్శ వినిపిస్తోంది. 2,3 నెలలుగా కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ సిబ్బందికి జీతాలు లేవు.ఏమంటే సాంకేతిక సమస్య సమస్య అంటు అంటూ సమాధానం ఇస్తున్నారు. పి.ఆర్ సి సమయంలో మాకొద్దు బాబూ ఈ పి.ఆర్.సి అంటే రాత్రికి రాత్రి బలవంతంగా జీతాలు వేసిన ప్రభుత్వం, అప్పుడు రాని టెక్నికల్ సమస్యలు ఇప్పుడే ఎందుకొచ్చినట్లు అని కొందరు ఉపాధ్యాయులు ప్రశ్నిస్తున్నారు. ఉపాధ్యాయుల బదిలీలు అనేవి ఇప్పుడే కొత్తగా జరిగాయా, అప్పుడెప్పుడూ రాని సమస్యలు ఇప్పుడే కొత్తగా ఎందుకొచ్చాయి, ఈ చర్యలన్నీ ఉద్యోగ, ఉపాధ్యాయులపై కక్ష సాధింపులో భాగం కాదా అనే ప్రశ్నలు వారిలో తలెత్తుతున్నాయి. కక్ష సాధింపు పరాకాష్టకు చేరుకున్నప్పుడు దాని ఫలితం కూడా అంతే తీవ్రంగా ఉంటుందన్న సంగతి పాలకులు మరిచారా, లేక ఉద్యోగులకు జ్ఞాపక శక్తి తక్కువగా ఉంటుందని అనుకుంటున్నారో తెలియదు కానీ తెగేవరకు లాగితే ఒక వర్గానికి నష్టం జరగక తప్పదు. ప్రభుత్వం ఉపాధ్యాయ సంఘాలు చేసిన విజయవాడ ఘటనపై మండిపడుతున్నట్లు ఆ మిస తోనే ఉద్యోగులను ఇరుక్కుని పెట్టేందుకు జీతాలు వేసేందుకు జాప్యం చేస్తున్నారన్న వాదన వినిపిస్తుంది. అయితే ఈ విధానంలో అటు ఉపాధ్యాయ ఉద్యోగ సంఘం లో గానీ, ఇటు ప్రభుత్వం కు గాని ఎవరికో ఒక్కరికే లాభం వర్తిస్తుంది. ప్రభుత్వంలో ఉన్న పెద్దలు ఈ అంశాన్ని గమనిస్తే ఈ దుస్థితి రాదని పలు ఉద్యోగ సంఘాల నేతలు అంటున్నారు.

- జీతాలు,పెన్షన్లు చెల్లింపులో ప్రభుత్వ వైఫల్యం...

రాష్ట్ర వ్యాప్తంగా 13లక్షల మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్ల జీతాలు,పెన్షన్లు చెల్లింపులో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని, ఈ రోజు తేదీ 10వ తేదీ వరకు కూడా దాదాపు లక్ష మంది ఉద్యోగు లు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు జీతాలు,పెన్షన్లు చెల్లించలేదని, దీనికి ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించాల్సి ఉంటుంది అనే భావన ఉద్యోగ సంఘాలు వ్యక్తపరుస్తున్నాయి.రాష్ట్ర లో ఉన్నటువంటి 13 లక్షల మంది ఉద్యోగులు, ఉపాధ్యాయు లు, కార్మిక, పెన్షనర్లు ప్రతి నెల జీతాలు, పెన్షన్ల కోసం ఎదురు చూస్తున్న దారుణ పరిస్థితి అత్యంత బాధాకరమని, ఈ ప్రభుత్వం దివాలా తీసిందా అని అనుమానం కలుగుతోంది ఆయా వర్గాలు అంటున్నాయి.

ప్రజా వ్యతిరేక, ఉద్యోగ, ఉపాధ్యాయ వ్యతిరేక ప్రభుత్వాలు ఎక్కువ కాలం మనుగడ సాధించలేవని చరిత్ర చెబుతుంది. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ సిపియస్ రద్దు, పాత పెన్షన్ పునరుద్ధరణ, ఔట్ సోర్సింగ్ కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధికరణ నేటికీ పూర్తిస్థాయిలో నెరవేర్చాలేదు.పాత పెన్షన్ పునరుద్ధరణ చేయక పోతే ఈ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పడానికి 13 లక్షల మంది,ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లు వారి కుటుంబ సభ్యులు మొత్తం 60 లక్షల మంది ఓటర్లు సిద్ధంగా ఉన్నారని ఎప్పటికప్పుడు సంఘాలు హెచ్చరిస్తూనే ఉన్నాయి.రాష్ట్రం లో చదువుకున్న నిరుద్యోగుల కోసం తక్షణం మెగా డీఎస్సీ వేయాలి. ఖాళీగా ఉన్నటువంటి 40 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి. జీ. ఓ.117 ను రద్దు చేయాలి,తరగతుల విలీనం ఉపసంహరణ చేయాలి.ఆదర్శ పాఠశాలల ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలు,నిర్వహించాలి,విద్యాశాఖ లో విలీనం చేయాలి. కస్తూరి బా పాఠశాలల ఉపాధ్యాయులకు కనీస వేతన చట్టం అమలు చేయాలి. ప్రభుత్వం లో విలీనం అయిన ఎయిడెడ్ ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు మంజూరు చేయవలసి ఉంది. వీటన్నింటినీ ఆయా సంఘాలు ప్రభుత్వ కక్షపూరిత చర్యగానే భావిస్తున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికైనా ప్రభుత్వం అటువైపుగా దిద్దుబాటు చర్యలు చేపట్టి అయా వర్గాల వారికి సయోధ్య కుదిర్చే దిశగా నడవవలసిన అవసరం ఎంతైనా ఉంది.

నాలుగేళ్ల ఉపాధ్యాయ విద్య కోర్సులో అడ్మిషన్లకు సన్నాహాలు

బిఆర్‌ఏయు కు 100 సీట్లకు 3008 మంది ఆప్షన్

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ యూనివర్సిటీలో ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచి ప్రారంభిస్తున్న నాలుగేళ్ల సమీకృత విద్యా కోర్సుల్లో అడ్మిషన్లకు సన్నాహాలు చేస్తున్నామని వర్సిటీ వీసీ ప్రొఫెసర్ నిమ్మ వెంకటరావు తెలిపారు. వర్సిటీలో బీఎస్సీ బీఈడీ (ఎంపీసీ)లో చేరేందుకు 1988 మంది. బి ఏ బి ఈ డి (హెచ్ ఈ పి) కోర్సులో చేరేందుకు 1020 మంది మొత్తం 3008 మంది విద్యార్థులు ఆప్షన్లు ఇచ్చినట్లు చెప్పారు. ప్రవేశాల కోసం రాష్ట్ర ఉన్నత విద్యా మండలికి లేఖ రాస్తున్నట్లు చెప్పారు. 8 సెమిస్టర్లు ఉండే నాలుగేళ్ళ ఈ కోర్సులో మొదటి మూడేళ్లు గ్రూప్ సబ్జెక్టులతో పాటు ఉపాధ్యాయ శిక్షణ కూడా ఉంటుందన్నారు. చివరి సంవత్సరం ఏడు ఎనిమిది సెమిస్టర్ లలో కేవలం ఉపాధ్యాయ విద్య సబ్జెక్టులు, ఇంటర్నల్ షిప్పు పాఠశాలల్లో బోధన సామాజిక అనుసంధాన కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఈ నాలుగేళ్ల డిగ్రీ కోర్సులో రెండు మేజర్ సబ్జెక్టులు ఉండడం వల్ల డ్యూయల్ డిగ్రీ పొందే వీలుందన్నారు. ఈ కోర్సులో అంగన్వాడి 1,2 తరగతులు కలుపుకొని ఫౌండేషన్ స్టేజ్ 3 ,4 ,5 తరగతులకు ప్రిపరేటరీ స్టేజ్ 6,7,8 తరగతులకు మిడిల్ స్టేజ్ 9, 10, 11, 12 తరగతులు కలుపుకొని సెకండరీ స్టేజీలు ఉంటాయని చెప్పారు. అంబేద్కర్ వర్సిటీలో ప్రారంభిస్తున్న ఈ కోర్సులో సెకండరీ స్టేజ్ విద్య కోర్సు బోధిస్తామన్నారు. కొత్తగా ప్రారంభిస్తున్న ఈ కోర్సు కు ప్రభుత్వం 15 రెగ్యులర్ అధ్యాపకుల పోస్టులు మంజూరు చేసిందని తెలిపారు.